క్లుప్తంగా

సామూహిక వ్రతాలు



నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): మండలంలోని పాలెం వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన సామూహిక వ్రతాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోరవి రామానుజాచార్యులు భక్త దంపతులతో వ్రతాలు చేయించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాల బిల్లులు ఇప్పించాలని ఎంపీకి వినతి



కల్వకుర్తిరూరల్: పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను దసరా లోగా విడుదల చేయించాలని పాడి రైతులు ఎంపీ మల్లురవికి వినతిపత్రం అందజేశారు. బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని, పాడి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు పాడి రైతులు తెలిపారు.

జీఓ 25ను సవరించాలి



బల్మూర్: విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీఓ నెంబర్ 25 సహేతుకంగా లేదని, ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో)ప్రతినిధులు కొత్తశ్రీధర్‌రావు, హన్మంత్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. జీఓ నెంబర్ 25ను సవరించాలని కోరుతూ శనివారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జాక్టో ప్రతినిధులు ధనలక్ష్మి,సతీష్, నరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, సృజన, రజాక్, శంకర్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి



తెలకపల్లి: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోనేరు సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రమైన తెలకపల్లిలోని కేకే రెడ్డి ఉన్నత పాఠశాలలో కైలాశ్‌సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



దోమలపెంట: ఈగలపెంటలోని డీఏవీ పాఠశాల విద్యార్థులకు ఈగలపెంట పోలీసులు శనివారం సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్స్, షీ టీమ్స్ తదితరాలపై సమగ్రంగా తెలియజేశారు. తదుపరి విద్యార్థినుల కున్న అనుమానాలను నివృతి చేశారు. హెడ్‌కానిస్టేబుళ్లు శివాజీ, యాదయ్య, కానిస్టేబుళ్లు నరేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆలయానికి ఎలక్ట్రిక్ డ్రం బహూకరణ



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వాసవీకన్యకా పరమేశ్వరి దేవాలయానికి ఎలక్ట్రిక్ మోటార్ డ్రమ్‌ను శనివారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ అందజేశారు. ఆలయ ట్రస్టు చైర్మన్ జూలూరు రమేష్ బాబుకు దేవాలయ ప్రాంగణంలో ఎలక్ట్రిక్ మోటార్ డ్రమ్‌ను అందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సెక్రెటరీ శ్రీధర్, పీఆర్‌ఓ అప్పాయిపల్లి శ్రీను, పూజారీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రేబిస్‌కి నివారణే మార్గం



నాగర్‌కర్నూల్‌లో రేబీస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

కల్వకుర్తి టౌన్: కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్‌కి నివారణే ప్రధాన మార్గమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో రేబిస్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేబిస్‌కి చికిత్స లేనందున, నివారణపై విస్తృత అవగాహన అవసరమన్నారు. జంతువుల ద్వారా మానవులకు సంక్రమించే వ్యాధులలో రేబిస్ అత్యంత ప్రమాదకరమైందని సూచించారు. పెంపుడు కుక్కల యజమానులకు విస్తృత అవగాహన కల్పించేలా అధికారులు కృషిచేయాలని, వారంతా రేబిస్ నిరోధక టీకాలను క్రమం తప్పకుండా వేయించాలన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు కుక్కకాటు వల్ల జరిగే అనర్థాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆహారాన్ని పూర్తి నాణ్యతతో రుచికరంగా ఉండాలని వంట మనుషులను సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, మున్సిపల్ చైర్మన్ సత్యం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్, డీఎంహెచ్‌ఓ స్వరాజ్యలక్ష్మి, ఆర్డీఓ శ్రీను, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులతోనే రేబిస్ వ్యాప్తి..

నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): ఇంటి వద్ద పెంచుకునే కుక్క, పల్లి, కోతి వంటి పెంపుడు జంతువులు కాటు వేసినప్పుడు రేబిస్ సోకుతుందని, పెంపుడు జంతువుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకటదాస్ అన్నారు. శనివారం పాలెం ప్రభుత్వ కళాశాల, బిజినేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులు కాటు వేసిన వెంటనే ఆ భాగంలో సబ్బు నీళ్లతో శుభ్రంగా కడిగితే 90 శాతం వ్యాధిని అదుపు చేయవచ్చన్నారు. పెంపుడు జంతువులు కాటు వేసినప్పుడు యాంటీ రేబిస్ టీకా వేసుకోవాలని, ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి, ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, వైద్య ఆరోగ్య సిబ్బంది రమేష్‌కుమార్, రాజేశ్వర్, నరసింహ, యాదగిరి, గోవర్ధన్, సువర్ణ, అరుణ, విద్యార్థులు ఉన్నారు.



బిజినేపల్లిలో రేబిస్‌పై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకటదాస్

లోక్‌అదాలత్‌లో 753 కేసుల పరిష్కారం

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని సీనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 753 కేసులు పరిష్కారమైనట్లుగా జడ్జిలు శ్రీదేవి, కావ్యలు తెలిపారు. కోర్టు పరిధిలో 88 కేసులు పరిష్కారం కాగా, అందులో 56 అడ్మిషన్ కేసులలో రూ.1,83,850 డబ్బులు కక్షిదారులు కట్టారు. ఎల్‌ఏ (కాంప్రమైజ్) 15 కేసులు, ఇతర కేసులు 17 రాజీ పడ్డారు. రెండో అదనపు కోర్టులో భాగంగా 665 కేసులు పరిష్కారం కాగా, రూ.1,29,520 ఫైన్ కట్టారు. రెండు కోర్టులలో కలిపి రూ.3,13,370 ఫైన్ రూపంలో కోర్టులో డిపాజిట్ అయినట్లు జడ్జిలు తెలిపారు.

కొల్లాపూర్‌లో 1,128 కేసులు..

కొల్లాపూర్: కొల్లాపూర్‌లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మెజిస్ట్రేట్ ఆర్‌వీఎస్ఎస్ మిథున్‌తేజ, జ్యోత్స్న గుంటి సమక్షంలో కక్షిదారులు రాజీ చేసుకున్నారు. కోర్టు పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్లు, బ్యాంకులు, ఎక్సైజ్‌శాఖకు సంబంధించిన కేసులు మొత్తం 1,128 పరిష్కారమయ్యాయి. లోక్‌అదాలత్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నె శ్రీహరితో పాటు అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఉన్నారు.



లోక్ అదాలత్‌లో మెజిస్ట్రేట్, న్యాయవాదులు

మున్సిపల్ సమావేశంలో గందరగోళం

నాగర్‌కర్నూల్: జిల్లా కేంద్రంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం నెలకొంది. సమావేశానికి చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఇద్దరూ హాజరు కాకపోవడంతో అధికారులు, కౌన్సిలర్లు కొంత అయోమయానికి గురయ్యారు. 24 మంది కౌన్సిలర్లు ఉండగా, కాంగ్రెస్‌కు సంబంధించి 12 మంది, ఒకరు బీజేపీకి సంబంధించిన కౌన్సిలర్లు హాజరయ్యారు. కోరం ఉండడంతో సమావేశాన్ని కొనసాగించేందుకు తీర్మానించారు. కౌన్సిల్ సీనియర్ కౌన్సిలర్ కావలి శ్రీనును అధ్యక్షుడిగా కొనసాగించారు. కౌన్సిల్‌లో చదివి వినిపించిన ఏజెండాలోని అంశాలను ఆమోదించారు.

అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు..

మున్సిపల్ సమావేశం అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్లు నేరుగా అదనపు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి చైర్మన్‌పై ఫిర్యాదు చేశారు. ఉద్దేశపూర్వకంగా ఎలాంటి సమాచారం లేకుండా సమావేశానికి గైర్హాజరై కౌన్సిలర్లను అవమానించారని, చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యార్థులకు పద్య పోటీలు



విద్యార్థులకు నగదు బహుమతులను అందిస్తున్న ఉపాధ్యాయులు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు సంబంధించిన 4 నుంచి 10వ తరగతి విద్యార్థులకు శనివారం మండల స్థాయి పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎం భాస్కర్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నాగర్‌కర్నూల్ మున్సిపల్ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు రూ.10 వేలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రూ.1500, ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు వారివారికి తోచిన విధంగా నగదు బహుమతులు అందజేశారు. 12 పాఠశాలల నుంచి 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అంతారం పాఠశాల విద్యార్థిని కావ్యశ్రీ 113 పద్యాలు పఠించి చూపరులను అలరించింది. కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను విడుదల చేసిన డీపీఓ

తెలకపల్లి: గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా మండలంలో ఆయా గ్రామాల ఓటర్ లిస్టులను పంచాయతీ అధికారులు సిద్ధం చేస్తున్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో డీపీఓ రామ్మోహన్‌రావు సందర్శించారు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఓటర్ లిస్టును విడుదల చేశారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి తుది ఓటర్ జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో అన్ని వార్డుల్లో ఓటర్లను జత చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

చారకొండ: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులతో కలిసి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సంబంధించిన 142 వార్డుల జాబితాను ప్రదర్శించారు. అయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఓటర్ జాబితాను ప్రదర్శించారు.



తెలకపల్లిలో ఓటర్ లిస్టును విడుదల చేస్తున్న డీపీఓ రామ్మోహన్‌రావు

సూర్యబాలగౌడ్‌కు మంత్రి, ఎమ్మెల్సీ నివాళి



పెద్దకొత్తపల్లి: మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ సోదరుడు సూర్యబాలగౌడ్‌కు వెన్నచర్లలో శనివారం దశదినకర్మలో పాల్గొని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న ఘనంగా నివాళులర్పించారు. వారితో పాటు పీసీసీ కార్యవర్గ సభ్యులు జగదీశ్వర్‌రావు, డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్, ఎస్సీ, ఎస్టీ జాతీయ నాయకులు జెట్టి ధర్మరాజు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉన్నారు.

నేడు చెంచులకు పరికరాలు పంపిణీ

మన్ననూర్: స్థానిక ఆది చెంచు కుటుంబాలకు ఆదివారం ఐకార్ సంస్థ వారు వ్యవసాయ పరికరాలు అందజేయనున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి భీముడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయం చేసుకునే 200 కుటుంబాలకు వ్యవసాయ పని ముట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా పురుగుల గుట్ట సమీపంలోని గిరిజన భవనంలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ఆదివాసి చెంచు రైతులు హాజరై తమకు ఐకార్ వారు అందించే వ్యవసాయ పరికరాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఆర్థిక సాయం

పెద్దకొత్తపల్లి: దేదినేనిపల్లికి చెందిన చెంచు లింగ స్వామి వాగులో కొట్టుకుపోయి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి గ్రామ యువకులు శనివారం రూ.5500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గుజ్జుల మల్లేష్ నాయుడు, రామకృష్ణ, బంగారయ్య పాల్గొన్నారు.

సీడ్‌బాల్ మొక్కల పెంపకంలో ఉపయోగకరం

పెద్దకొత్తపల్లి: సీడ్‌బాల్ మొక్కల పెంపకానికి ఎంతో ఉపయోగపడతాయని, వాసవీకన్యకా పరమేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు సీడ్‌బాల్స్‌ను తహసీల్దార్ జెకె మోహన్, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గిన్నీస్ బుక్కు రికార్డు కోసం సీడ్ బాల్స్‌ను పాఠశాలల విద్యార్థులకు అందజేశారు. వాటిని పాఠశాల ఆవరణలో వెదజల్లారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ వారి ఆదేశానుసారం స్థానిక ఆర్యవైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి రమేష్, రాగిశెట్టి, రీజనల్ చైర్మన్ మల్లేష్, ప్రవీణ్‌కుమార్, నరేష్ పాల్గొన్నారు.



సీడ్‌బాల్స్ పంపిణీ చేస్తున్న తహసీల్దార్ మోహన్

టాస్క్ సీఓఓను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



టాస్క్ సీఓఓ రాఘవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

వెల్దండ: మండలంలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు శనివారం హైదరాబాద్‌లోని టాస్క్ సీఓఓగా బాధ్యతలను స్వీకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ఆవరణలో రూ.20లక్షలతో అతిథి గృహ నిర్మాణం చేపటాతమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ప్రసాద్, నాయకులు పర్వత్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ రెడ్డి సందీప్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఉన్నారు.

గొర్రెల కాపరులకు సహకరిస్తాం

మన్ననూర్: గొర్రెల కాపరులు అనుకూలమైన నిర్ణయానికి వస్తే వారికి అటవీశాఖ తరుపున పూర్తి స్థాయిలో సహకరిస్తామని డీఎఫ్‌ఓ రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం అఖిల భారత యాదవ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాశన్న యాదవ్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొర్రెలను అటవీ సరిహద్దు ప్రాంతాల్లో మేపుకునేందుకు సహకరించాలని నాయకులు కోరారు. స్పందించిన డీఎఫ్‌ఓ గొర్రెల కాపరులతో ఓ సమావేశం ఏర్పాటు చేయాలని, అక్కడికి వచ్చి వారితో కొన్ని మాటలు చెప్పి వారికి సహకరించే విధంగా చర్యలు తీసుకుంటామని డీఎఫ్‌ఓ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రామలింగం యాదవ్, యాదవ సంఘాల నాయకులు జబ్బు వెంకటేష్ యాదవ్, జాల మల్లయ్య యాదవ్, దొడ్ల మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, జట్టి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



డీఎఫ్‌ఓ రోహిత్‌రెడ్డిని సన్మానిస్తున్న యాదవ సంఘాల నాయకులు

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, సీడీపీఓ

కొల్లాపూర్: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య నాగరాజు, సీడీపీఓ వెంకటరమణ అన్నారు. కొల్లాపూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. పలువురు గర్భిణులకు సీమంతం చేశారు. చైర్‌పర్సన్, సీడీపీఓలు వారికి పండ్లు, స్వీట్లు అందజేశారు. జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు రోహిత్, ఏసీడీపీ అనంతలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రశీదున్నిసా మాట్లాడారు.

తాడూరు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే పోషకాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ సంగీత అన్నారు. సమావేశంలో సూపర్‌వైజర్ వనజ, ఎంపీడీఓ బ్రహ్మాచారి, ఏపీఎం శేకర్, పంచాయతీ కార్యదర్శి పవన్ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: తల్లీబిడ్డల సంరక్షణ కోసం పోషకాహారం అందించాలని సీడీపీఓ లక్ష్మి అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. హాజీపూర్ సెక్టార్‌లో పోషణ మాసం నిర్వహించారు. సూపర్‌వైజర్లు ఉన్నారు.

మూడో రోజూ విద్యుత్ ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న ఇంజినీర్లు, ఉద్యోగులు

దోమలపెంట: రామగుండంలో నూతనంగా నిర్మించనున్న 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సంగరేణితో సంబంధం లేకుండా టీజీ జెన్‌కో యాజమాన్యమే నిర్మించాలని కోరుతూ ఈగలపెంటలో భూగర్భ విద్యుత్ కేంద్రం ఇంజినీర్లు, ఉద్యోగులు, ఆర్టీజియన్లు చేస్తున్న నిరసన శనివారం మూడో రోజుకు చేరింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సీఈ పరిపాలన కేంద్రం శక్తి సదన్ వద్ద స్థానికంగా తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎస్.సునీందర్ ఆధ్వర్యంలో ఇంజినీర్లు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

గుర్రం జాషువా జయంతి



బహుమతులతో విద్యార్థులు

తాడూరు: మండలంలోని ఐతోల్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రముఖ కవి గుర్రం జాషువా 130వ జయంతిని క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్టడీ సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ స భ్యులు పోల శ్రీనివాసులు, రాఘవేందర్, శ్రీనివాసాచారి, సైదులు ఉన్నారు.

కొల్లాపూర్: కొల్లాపూర్‌లోని ప్రభుత్వ పీజీ కళాశాలలో గుర్రం జాషువా జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రిన్సిపల్ మార్కోపోలోనియస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు బెడ్స్ బహుమతి

మన్ననూర్: ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఇంటర్ నేషనల్ స్వేరోస్ నెట్‌వర్క్, విస్డమ్ లీగ్ సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పరుపులు(బెడ్స్) బహుమతిగా అందజేశారు. మన్ననూర్‌లోని గిరిజన ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'మత్తు పదార్థాలు విద్యార్థులకు హానికరం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల విలువైన 6 పరుపులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘనంగా స్వాగతం

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం కొత్త విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు వారికి స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించారు. ప్రిన్సిపల్ కమర్ షాజహాన సుల్తాన, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

నల్లమల విద్యార్థికి ప్రశంసాపత్రం



అచ్చంపేట రూరల్: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్, కౌమార విద్యపై పోస్టర్ మేకా పోటీలో నల్లమల విద్యార్థి ప్రతిభ చాటాడు. పట్టణంలో ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి ఈశ్వర్‌చంద్ర జిల్లాలో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ప్రశంసా పత్రం అందజేశారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



తెలకపల్లి నెహ్రూచౌరస్తాలో..

నాగర్‌కర్నూల్‌రూరల్: చిన్న వయస్సులోనే దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి భగత్‌సింగ్ అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్‌నర్సింహ అన్నారు. సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే దేశం గురించి ఆలోచించి ఉరికంభాన్ని ఎక్కాడని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, దేశమోని ఆంజనేయులు, కేశమొల్ల శివకృష్ణ, బాలపీరు, తిరుపతయ్య, చిన్నయ్య, మల్లయ్య పాల్గొన్నారు. బీసీ సంఘం కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు.

ఉప్పునుంతల: మండలంలోని పెనిమిళ్లలో భగత్‌సింగ్ యు వజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ యువజన సంఘం సభ్యులు విజయ్, అశోక్‌గౌడ్, అంజి, కిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలకపల్లి: సర్దార్ భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలని సీపీఐ మండల కార్యదర్శి వేణెపల్లి రవిందర్ అన్నారు. మండల కేంద్రం, గౌరెడ్డిపల్లిలో నెహ్రూ చౌరస్తాలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌ రెడ్డిపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. గౌ రెడ్డిపల్లిలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సూర్యశంకర్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో శంకర్‌గౌడ్, రవిందర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అవుట వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశమోని ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బాలపీరు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ ఇవ్వాలి

తాడూరు: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 12 ఏళ్లుగా నోటిఫికేషన్ లేవని, తక్షణమే ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాలని బీఎంఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి విజయ్, అంబేడ్కర్ జిల్లా నాయకులు జెట్టి చంద్రయ్య, సురేష్‌లు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

సభ్యత్వ నమోదు

కోడేరు: మండలంలోని జెడ్పీ హెచ్ ఎస్‌లలో ఎస్టీయూ సభ్యత్వ న మోదును జిల్లా అధ్యక్షులు మురళీ ప్రారంభించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ఎస్టీయూ అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి దుర్గ, సహాయ కార్యదర్శి వెంకటస్వామిను ఎన్నుకున్నారు.